18 వసంతాలు
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 11 ఏప్రిల్ 2025 | పేజీలు 11

## ఈశ్వర.. సర్వేశ్వర..
# గొడ్డేరు భూములు కాపాడండి

**తిరుపతి జిల్లా కలెక్టర్ గారూ స్పందించండి**

**ఎమ్మెల్యే గారూ గొడ్డేరు భూములు కాపాడండి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వర్ణముఖినది పరివాహ ప్రాంతం గొడ్డేరు భూములు రోజు రోజుకు కబ్జాకు గురవుతున్నాయి. అక్రమ కట్టడాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రభుత్వం మారిన వెంటనే గొడ్డేరు భూకబ్జా దారులు పార్టీలు మారుస్తూ. అన్ని రాజకీయ పార్టీలకు డొనేషన్లు ఇచ్చి వారి ఆస్తులు. వారి భూములు కాపాడు కుంటున్నారు. వారిపై తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకుని దేవస్థానం భూములు కాపాడాలని శివయ్య భక్తులు కోరుతున్నారు. సర్వే నెంబర్ 286/1, 291.306, 337, 329, 325, 324, 2521.2 మొత్తం 30 ఎకరాలు 21 సెంట్లు భూములు కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం. ఇతర ప్రాంతాలు భూబకాసురులు కబంద హస్తాలలో చిక్కుకుని కబ్జాకు గురికావడం జరిగింది. శ్రీకాళహస్తి రెవెన్యూ అధికారులు. సర్వేడిపార్ట్మెంట్ అధికారులు. దేవస్థానం అధికారులు. వైసిపి ప్రభుత్వంలో కీలక నేతలు గొడ్డేరు భూములను రికార్డులు తారుమారు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా అప్పగించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో విచారణ చేసి నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకునే నాథుడే లేడు. గతంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ఒక తహసీల్దర్, రెవెన్యూ



మిగతా 2లో

# ఉపాధ్యాయ ముసుగులో...
# అరాచక టీచర్



**ఉన్నతాధికారుల అండదండలతో ఉద్యోగం కొనసాగింపు**

**గుట్టుచప్పుడు కాకుండా విస్తరిస్తున్న తన వ్యాపార సామ్రాజ్యం**

**ఎవ్వరినీ లెక్క చేయని ఉపాధ్యాయుడు**

**మండలంలోనే ఎక్కువ కోర్టు కేసులు కలిగిన వ్యక్తిగా ముద్ర**

**నా దగ్గర డబ్బు బలం ఉంది ఎవరినైనా మేనేజ్ చేయగలను అనే ధీమా**

**పలుమార్లు అతనిపై ఫిర్యాదులు వెళ్లిన పట్టించుకోని అధికార యంత్రాంగం**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వృత్తినే దైవంగా భావించి పదిమంది పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పే ఒక గురువు తమ ఉపాధ్యాయ వృత్తిని అడ్డుగా పెట్టుకొని పలు మోసాలకు, పలు అక్రమాలకు అడ్డాగా నిలిచాడు. ఎవరైనా చెడు మార్గంలో పోతే అది తప్పు... ఆ ధారిలో పోకూడదని బుద్ధులు చెప్పే నీతి మంతులుగా ఉండాలని ఉపాధ్యాయులు చెపుతారు. కానీ ఇక్కడ దానికి విరుద్ధంగా అంతా అక్రమాల ముసుగులో పలు వ్యాపారాలను సాగిస్తున్నాడు ఒక టీచర్... ఇది ఎక్కడో కాదు సుమా... తిరుపతి జిల్లా లోని పాకాల మండ లం పచ్చిపాలపల్లి గ్రామంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆర్.శేషాద్రి ,హెడ్మాస్టర్ /సెకండ్ గ్రేట్ టీచర్. ఇతనిపై తిరుపతి కోర్టులో పాకాల కోట్లు పలురకాలైన కేసులున్నాయి. చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నెం.01/2021, ఎఫ్ఐఆర్ నెం.314/2022, ఎఫ్ఐఆర్ నెం.105/2024, ఓఎస్.నెం.74/2022, ఓఎస్.నెం. 670/2022. ఇది కాకుండా ఇదివరకు అతనిపై

మిగతా 2లో

# పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రానున్న సంవత్సరంలో పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాల్సిన ఆవశ్యకత ఉందని, అందు కొరకు ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, మానవ వనరులు, పోలీస్ బలగాలు, ఎలక్టోరల్ రోల్ తదితర అంశాలపై దృష్టి సారించి, ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల నిర్వహణ జరిగేలా ఉండాలని రాష్ట్రఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రానున్న సంవత్సరం మునిసిపల్ ఎన్నికలు, పంచాయితీరాజ్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై అధికారులకు సూచనలు చేస్తూ, అలాగే అధికారుల సలహాలు




మిగతా 8లో

# చిత్తూరు హార్టికల్చర్ కాంక్లేవ్-2025ను విజయవంతం చేయండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో శుక్రవారం పట్టణంలోని ప్రవేటు ఎన్‌పీసి పెవిలియన్ కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు మామిడి అమ్మకం దారులు, కొనుగోలు దారులు చిత్తూరు హార్టికల్చర్ కాంక్లేవ్ -2025. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు డిఆర్ఓ మోహన్ కుమార్‌తో కలసి శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే మామిడి అమ్మకందారులు, కొనుగోలు దారులు, చిత్తూరు హార్టికల్చర్ కాంక్లేవ్-2025. కార్యక్రమానికి సంబంధించి వ్యవసాయ అనుబంధాల శాఖలు, పౌర సరఫరాల శాఖ డిఎస్ఓ, డియం, డిఆర్డీఏ, డియల్‌డిఓ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించే మామిడి కొనుగోలుదారులు, అమ్మకం దారులు ఎగుమతి అవకాశాలకు సంబంధించి రైతుల తో నిర్వహించే కార్యక్రమంలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావులేకుండా వ్యవసాయ అనుబంధాల శాఖల అధికారులు సమన్వయతో పనిచేసి విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను వారు సంక్రాంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, సుమారు ఐదు వందల మంది రైతులు పాల్గొనున్నారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, పట్టుపరిశ్రమ శాఖ జెడి, శోభారాణి, ఉద్యాన శాఖ డీడీ మధుసూదన్ రెడ్డి, డిఎస్ఓ శంకరన్, డీఎం సివిల్ సప్లైస్ మేనేజర్ బాలకృష్ణ,ఏ పిడీ డిఆర్డీఏ రవి, డియల్‌డిఓ రవికుమార్ పాల్గొన్నారు.





# వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు గురువారం శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. వసంత ఋతువులో మలయప్పస్వామికి జరిగే ఈ ఉత్సవానికి వసంతోత్సవమని పేరు. ఎండ వేడి నుండి స్వామి వారు ఉపశమనం పొందేందుకు జరిపే ఉత్సవం కావడంతో దీన్ని ఉపశమనోత్సవమని కూడా అంటారు. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధుర ఫలాలను స్వామివారికి నివేదిస్తారు. ఈ వేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్పస్వామి వారు

మిగతా 8లో

## ముగిసిన శ్రీరాముని బ్రహ్మోత్సవాలు

**గూడూరు (తమ్మినపట్నం), మేజర్‌న్యూస్:** తమ్మినపట్నం గ్రామంలో వెలిసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానములో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసాయి. చివరి రోజున ఉదయం స్వామి వారికి పూలంగి సేవ కార్యక్రమం జరిగింది. సాయంత్రం డోలోత్సవం, ఏకంతసేవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.





అంతకు ముందు రోజు రాత్రి జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తానంకి నానాజి పాల్గొనగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోట సతీష్ యాదవ్, కమిటీ సభ్యులు, బక్తులు అధిక సంఖ్యలో పాల్గోనారు.

## వైయస్ భారతిపై ఐటిడిపి సభ్యుడు వ్యాఖ్యలు సిగ్గు చేటు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం ఐటిడిపి సభ్యుడు వ్యాఖ్యలు యావత్ సమాజం సిగ్గుపడేలా ఉంది. ఆడవారిపై ఇలాంటి వ్యాఖ్యలు సబబు కాదు కూటమి ప్రభుత్వం ఆడవారి గురించి చెప్పే మాటలకి చేతలకి సంబంధం లేదు కూటమి ప్రభుత్వం వచ్చాక ఆడవారికి భద్రత లేకుంటపోయింది ఇది కూటమి ప్రభుత్వంకి సిగ్గు చేటు భారతిపై ఇలా మాట్లాడిన వాడిపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలి.ఇలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసిన వెంటనే కఠినమైన చర్యలు తెలుసుకోవాలి.అలా కాకుండా కిరణ్ పై నామమాత్రం కేసు పెట్టి చేతులు దులుపు కున్నారు. కూటమి ప్రభుత్వం వ్యవహారం చూస్తుంటే కూటమి ప్రభుత్వం మే చిపించినట్టు ఉంది వారి వ్యవహారం.



## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐటీయూసీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ అన్నారు. గురువారం మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో పులిచెర్ల ప్రాజెక్టులోని సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల అంగన్వాడీ వర్కర్స్ విస్తృతస్థాయి సమావేశం ప్రాజెక్ట్ ఏఐటీయూసీ నాయకులు సరస్వతి, అలివేలు, మోబిన తాజ్ బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారంగా అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచి, పని భారం తగ్గించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటికీ జీవోలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచి, పని భారాన్ని తగ్గించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ లను సరిగా పనిచేయడం లేనందున ప్రభుత్వం సెల్ ఫోన్ మార్చి ఇవ్వాలని కోరారు. అలాగే మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం బాల సంజీవిని 2.0 వెర్షన్ విడుదల చేసిందని అందులో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. వాటన్నింటిని పరిష్కరించిన తరువాత బాల సంజీవని యాప్ 2.0 వర్షన్‌లో పనిచేయటానికి ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు. నెల నెలా వేతనాలు, బిల్లులు 5 తేదీ నాటికి చెల్లించాలని, లేనిపక్షంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ చాలా ఇబ్బందిగా ఉంటుందన్నారు. స్టాక్‌ను అంగన్వాడీ కేంద్రాలకు సకాలంలో చేర్చే బాధ్యతను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని కోరారు. 2.0బాలసంజీవని యాప్‌లోని సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం కమిషనర్‌ని కలుస్తామన్నారు. పోషణ ట్రాకర్ యాప్‌లో ఈకేవైసీ, ఓటీపీ పనిచేయడం కుదరదని, క్యాప్చర్ ఫోటోతో, 25 డేస్‌కి స్కిప్ చేసి చేస్తామన్నారు. ఈ సమావేశంలో అంగ న్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కోదండయ్య, అంగన్వాడివర్కర్స్ జిల్లా నాయకులు అరుణ, పులిచెర్ల ప్రాజెక్టు నాయకులు సరస్వతి, మోబిన్‌తాజ్ బేగం, అలివేలు, రమణమ్మ, గీత, శశికళ, ధనలక్ష్మి, సుజాత, ఈశ్వరి, అమృత, ప్రేమలతా, శ్యామల, సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే జయంతికి ఎమ్మెల్యేకి ఆహ్వానం

**పలమనేరు మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 199.వ జయంతి ఉత్సవ కార్యక్రమం పలమనేరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద బీసీ ఫ్రంట్ అధ్యక్షులు పూలే గోవిందస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల కార్యక్రమానికి రావాలని పలమనేరు శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డికి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గ బీసీ సంఘ ప్రతినిధులు బీసీ ప్రజా ప్రతినిధులు బీసీ ఉద్యోగ ప్రతినిధులు బీసీకుల సంఘాల నాయకులు హాజరై కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని కోరారు.



## ఈశ్వర.. సర్వేశ్వర.. గొడ్డేరు భూములు కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

సిబ్బంది ఉండేవారు. ఎక్కడ కబ్జా జరిగిన వెంటనే స్పందించి కబ్జాకు గురైన భూములు స్వాధీనం చేసుకునేవారు. ప్రస్తుతం ఆ డిపార్ట్మెంట్ లేదు. గత 5 సంవత్సరాలుగా దేవస్థానం భూములు ఆస్తులు రోజు రోజుకు కుదించ బడుతున్నాయి. దేవస్థానం భూములు పర్యవేక్షణ చేసే ప్రజా ప్రతినిధులు. దేవస్థానం అధికారులు లేక కబ్జాదారులు పెట్రేగి పోతున్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం యాజమాన్యం చెప్పే మాటలకు. చేసే పనులకు ఏమాత్రం పొంతన ఉండదు. మేము సమాజాన్ని ఉద్ధరిస్తున్నాం పది మందికి ఉపాధి కల్పిస్తున్నాం అని పగల్బాలు పలుకుతారు. కానీ ఆచరణలో వింత పోకడలు అవలంబిస్తూ వారి స్వార్థం వారు చూసుకుంటారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో స్వర్ణముఖి నది కట్టమీద రోడ్డు నిర్మాణం సేపడితే ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని భావించారు. 30 అడుగులు రోడ్డు నిర్మాణానికి నిధులు సమీకరించి పక్కా ప్రణాళిక బద్ధంగా ముందు కెళ్లారు. ఎంజీఎం యాజమాన్యం స్వర్ణముఖి నది మా పట్టా భూములో ఉన్నది రోడ్డు వెయ్యడానికి వీలు లేదని రోడ్డు నిర్మాణంను పూర్తిగా ఆపి వేయడం జరిగింది. గొడ్డేరులో ఆక్రమణ దారులు స్వర్ణముఖి నది భూమి గొడ్డేరులొ లాడ్జిలు నిర్మాణాలు ఇచ్చిల విడిగా రోజు రోజుకు పెరుగు తున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు పూజలకు స్వర్ణముఖి నది గొడ్డేరులో పూల తోటలు పెంచి స్వామి అమ్మవార్లు పూజలకు ఉపయోగించే వారు. పూల వనాలు ఫెంచి పోషించి ఆహ్లాదకరంగా ఉంచేవారు. ప్రస్తుతం అ పరిస్థితి లేదు. స్వర్ణ ముఖి నది ప్రైవేట్ లాడ్జీలతో నిండుగా దర్శనం మిస్తున్నాయి. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు వేలాది ఎకరాలు భూములు ఉన్నాయని రికార్డులు చెబుతున్న పట్టించుకునే నాధుడే లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు. దేవస్థానం అధికారులు స్పందించి రెవెన్యూ యంత్రాంగాన్ని నియమించి కబ్జాదారులు నుండి దేవస్థానం భూములు కాపాడాలని శివయ్య భక్తులు కోరుతున్నారు.



## ఉపాధ్యాయ ముసుగులో... అరాచక టీచర్

(మొదటిపేజీ తరువాయి)

ల్యాడరింగ్ కేసుకు సబందించి ఆర్ఎం వెంకటలక్ష్మి 6/8/2022తేదీన చంద్రగిరి పోలీస్ స్టేషన్లో అతను పై కంప్లీట్ కూడా ఇవ్వడం జరిగింది , అతనిపై గతంలో కూడా జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదులు కూడా వెళ్లాయి అయినా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు అతనిపై ఏమన్నా చర్యలు తీసుకోవాలంటే వారితో కుమ్మక్కై వారిని కూడా తనకు అనుకూలంగా మార్చేసు కుంటాడు. ఇకనైనా ఉన్నతాధికారులు అతను చేస్తున్న అఘాట్యాలను పరిశీలించి వెంటనే తగు చర్య తీసుకోవాలని కోరుకుంటున్నారు.

ఈ విషయంగా మండల విద్యాశాఖ అధికారి బాబ్జీని వివరణ అడగ్గా అతనిపై పలు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నది నిజమే, కానీ తన వ్యక్తిగత విషయాల్లో మేము జోక్యం చేసుకోకూడదు. ఇదివరకే టీచర్ శేషాద్రిపైన చంద్రగిరి ఎంఈఓ కూడా విచారణ జరిపారని అతనిపై పలు నివేదికలు కూడా జిల్లా విద్యాశాఖ అధికారికి ఇదివరకే పంపారని తెలిపారు. అతని పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోమంటే తప్పకుండా పై అధికారుల సూచనలు మేరకు అతనిపై చర్య తీసుకుంటామని తెలిపారు.



## పోషణ్ పక్వాడ్‌పై అవగాహన ర్యాలీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం చిల్లకూరు మిక్సిడ్ కాలనీలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్ర ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మెహబూబి పాల్గొన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. ఆరోగ్యవంతమైన చిన్నారుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని విధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ, గర్భవతులు, బాలింతలు, ఆంగన్‌వాడి కార్యకర్త అలేఖ్య, కమల, సహాయకురాలు. శ్యామలమ్మ ఎంఎల్‌పిహెచ్ లక్ష్మి, ఆశా వర్కర్ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి అందచేత

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం బురదగాలి కొత్తపాళెం గ్రామానికి చెందిన హృద్రోగ బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిని ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్ అందచేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గుండె సంభందిత వ్యాధితో బాధపడుతున్న యర్రబోతు రామూర్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి(ఎల్ఓసి) కింద మంజూరు అయిన 4 లక్షల 50 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఎంఎల్ఏ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలలోనే సిఎంఆర్ఎఫ్ కింద ఎంతో మందికి సహాయం అందించామన్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపుగా 66 మందికి సుమారుగా 80 లక్షల 10 వేల రూపాయలు అందించామన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా పేదవారు అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ నందు చూపించుకున్న బిల్లులను తీసుకొస్తే సిఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

**కోట, మేజర్‌న్యూస్:** కోట తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం తహసీల్దార్ కటారి జయజయరావు రెవెన్యూ సిబ్బందితో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలం నేపథ్యంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా తమ కార్యాలయ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్న ప్రజలు, అర్జీదారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగుజాగ్రత్తలు పాటించాలన్నారు. వేసవితాపంలో చలివేంద్రాలు కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు. ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పఠాన్ అజ్మతుల్లాఖాన్, ఆర్ఐ మధులత, వీఆర్ఓలు, వీఆర్ఏలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వరస్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.







గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జ్యూల్ ఓరం, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, అంబిక కృష్ణలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హెల్పేజ్ కార్యక్రమంలో భాగంగా నిరుపేద వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఎఎఆర్ రోటరీ భవనంలో జరిగిన కార్యక్ర మంలో 25 మంది నిరుపేద వృద్ధులకు బియ్యం, ఫలసరుకులు ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు రోటేరి యన్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి రోటేరియన్ జి.జి.నాయుడు, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్స్ రోటేరియన్ బి.దశరథరామిరెడ్డి, రోటేరియన్ బి.మయూరి శ్యామ్‌యాదవ్, రోటేరియన్స్ బి.రాంప్రసాద్, రవికుమార్, బలరాం రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.




## ఎన్‌బికెఆర్‌లో సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్ విజయవంతం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 7వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు నిర్వహించబడిన "సైబర్ సెక్యూరిటీ ఫండమెంటల్స్ అండ్ ప్రాక్టికల్ అప్లికేషన్స్" వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. సుప్రజా టెక్నాలజీస్ టీమ్ నిర్వహించిన ఈ వర్క్షాప్‌లో వివిధ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్క్ షాప్ చివరి రోజున, విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించేందుకు ఒక ప్రత్యేక హ్యాకథాన్ నిర్వహించబడింది. ఈ హ్యాకథాన్‌లో ప్రతిభ చూపిన టాప్ 93 మంది విద్యార్థులకు సుప్రజా టెక్నాలజీస్ నుండి ఇంటర్న్షిప్ ఆఫర్ లెటర్లు అందజేయబడ్డాయి. ముగింపు కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ డాక్టర్ వి.విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కెరీర్‌కు ఇలాంటి వర్క్షాప్‌లు చాలా ముఖ్యమన్నారు. సీయస్‌సీ విభాగాధిపతి డాక్టర్ ఏ రాజశేఖర్ రెడ్డి, ఎయిడ్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నారాయణరావు, కౌన్సెలర్ డాక్టర్ సురేష్ బాబు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇంచార్జి డాక్టర్ చంద్రకాంత్ , సైబర్ సెక్యూరిటీ క్లబ్ ఇంచార్జి శివప్రతాప్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.




## జిందాల్ పరిశ్రమ వద్ద ఆందోళన విజయవంతం చేయండి

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** పరిశ్రమలు స్థానిక యువతకు ప్రాధన్యం ఇవ్వక పోవడంపై నిరసనగా జిందాల్ వద్ద చేస్తున్న ఆందోళనను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైయ్యే ఆందోళన కార్యక్రమంలో ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నవీన్ కుమార్ రెడ్డి కుటుంబానికి మాజీ సీఎం కిరణ్ పరామర్శ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల నవీన్ మాతృమూర్తి అకాల మరణం చెందిన విషయం విధితమే.. కర్మ క్రియల కార్యక్రమానికి హాజరు కాలేకపోవడంతో గురువారం మాజీ సీఎం, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకొని అక్కడి నుంచి తిరుపతిలోని వివి మహల్ రోడ్డు లో ఉన్న నవీన్ కుమార్ రెడ్డి ఇంటికి చేరుకున్నారు. వారి మాతృమూర్తి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎక్కువ సమయం కుటుంబ సభ్యులతో గడిపి అందరికీ ధైర్యం చెప్పారు. నవీన్ కుమార్ రెడ్డి సోదరులు భువన్ కుమార్, జీవన్ కుమార్‌లతో పాటు బంధుమిత్రులందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. వారి వెంట నిఖిలేష్ రెడ్డి,రెడ్డప్ప రెడ్డి,అమాస రాజశేఖర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,పురుషోత్తం నాయుడు, వెంకట, ప్రసన్న సురేష్ మహేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి అక్కడి నుంచి తిరుగు ప్రయాణమయ్యారు.





## రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్‌కు అంతరాయం

### ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు పనులు జరుగుతున్న దృష్ట్యా వన్ వే పైనే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు స్తంభించిపోయి ట్రాఫిక్ ఏర్పడింది. భారీగా వాహనాలు రోడ్డుమీద నిలిచిపోవడంతో పాదచారులు సైతం ఇబ్బందులకు గురి అయ్యారు.సూచిక బోర్డు లేకపోవడంతో వాహన చోదకుల అవస్థలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ కోసం కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ సూచిక పోతే ఏర్పాటు చేయడం రావడంతో విమర్శలకు దారి తీస్తుంది. పెట్టి సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేని దుస్థితిలో అధికారులు ఉన్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ట్రాఫిక్ గురించి ఎవరైనా ప్రశ్నిస్తే, కాంట్రాక్టు అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. రవి నగర్ బైపాస్ రోడ్డు వైపు మట్టి అడ్డుగా పోసి రోడ్డు క్లోజ్ చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ రాజ్యంగా ట్రాఫిక్ డైవర్షన్ కు సంబంధించిన ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండానే తమ ఇష్టానుసారం రోడ్డు పనులు చేపడుతుండడంతో ప్రజలు నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులతో నరకయాత్ర పడుతున్నారు. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని భారీ వాహనాలకు, ఆర్టీసీ బస్సులకు వెంకన్నపాలెం బైపాస్ రోడ్డు సులభ మార్గం వైపు మళ్ళించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాడు ఎంపీడీవో అధ్యక్షతన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం




జరిగినది. ఈ సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో జరుగు ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోను ఉపాధిహామీ పథకం సిబ్బంది పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, సకాలంలో గోకులం షెడ్స్, క్యాటిల్ పాండ్స్ తదితర పనులు పూర్తి చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్స్ గ్రామంలో అందుబాటులో ఉంటూ కరువు పనిని నిత్యం పర్యవేక్షిస్తూ ప్రతి ఒక్కరికి పని కల్పించవలసిందిగా ఆదేశించడం జరిగినది. ఇంక రాబోవు అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని గ్రామాలని అభివృద్ధి పథంలో నడిపించవల సిందిగా ఆదేశించడం జరిగినది, గ్రామాల్లో ఎక్కడ కూడా అవినీతికి తావివ్వకుండా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విజయ, ఫీల్డ్ అసిస్టెంట్స్, ఈసీ మల్లికార్జున పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు




**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో మనోహర్ గౌడ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటరెడ్డిపాలెం పల్లెపాలెంలోని అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోషణ పక్వాడ ఈనెల 8 నుండి ఏప్రిల్ 22 వరకు జరుగుతాయి. ఈ పోషణ కార్యక్రమం 1000రోజులు సంరక్షణ గర్భవతులు, బాలింతలకు 270 రోజులు 7.3 సంవత్సరాల పిల్లలకు 730, వెయ్యి రోజులు సంరక్షణపోషణ పక్వాడ్ పోషకఆహారం లోపంలో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందేటట్లు చూసి, 0 నుండి 6 సంవత్సరాలు పిల్లలు బరువు ఎత్తు వారి స్థితి విదానం నుండి సరైన స్థితికి వచ్చేటట్లు తీసుకోవలసిన జాగ్రత్తలును మేనరికం పెళ్లిళ్లు 18 సంవత్సరాల వరకు పెళ్లి చేయరాదు. వారంలో ప్రతి శుక్రవారం డ్రైడే చేసుకోవాలని గ్రామంలో ఉన్న లబ్దిదారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ మునుకుమారి, సూపర్వైజర్ బుజ్జమ్మ, అంగన్వాడి కార్యకర్త చెన్నమ్మ , ఆయా సుదమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.





# నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి

## - సిమెంట్ రోడ్డు, కాలువలు ప్రారంభించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే అభివృద్ధి పనులు చేపట్టి పూర్తిచేసి, ప్రారంభోత్సవాలు చేస్తున్నామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం ఉదయం నగర పాలక పరిధిలోని లాయర్స్ కాలనీ, ఎస్పీ బంగ్లా రోడ్డులో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. 4వ వార్డు పరిధిలోని లాయర్స్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, కాలువను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. లాయర్స్ కాలనీ ప్రజలు, కాలనీ అసోసియేషన్ వినతి మేరకు సిమెంట్ రోడ్డు, కాలువ నిర్మించామని.. మిగిలిన పనులను రాబోయే రెండు మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. స్థానికంగా పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎస్పీ బంగ్లా రోడ్డులో వర్షపు నీటి ప్రవాహం కోసం రూ.25 లక్షలతో నిర్మించిన మేజర్ కాలువను ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, పరిశీలకులు సునీల్ కుమార్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, వార్డు ఇన్చార్జులు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



# గంగమాంబ పురం గ్రామాన్ని సందర్శించిన చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని గంగమాంబపురం గ్రామంలో గత కొద్ది కాలంగా కొనసాగుతున్న భూ వివాదాల నేపథ్యంలో, జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గంగమాంబపురం గ్రామంలో గత కొంత కాలంగా భూమికి సంబంధించిన వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ స్వయంగా గ్రామాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో సందర్శించి, అక్కడి భూ వివాదానికి సంబంధించి పరిస్థితులను సమీక్షించారు. రెవెన్యు, పోలీసు అధికారులు సిద్ధం చేసిన నివేదికలను పరిశీలించిన ఎస్పీ నివేదికల ప్రకారం న్యాయం చేస్తామని, అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ఎవరికైన భూ సమస్యలు ఉంటే సోమవారం జిల్లా పోలీసు కార్యాలయము నందు జరిగే ప్రజా సమస్యల ఫిర్యాదు కార్యక్రమానికి వచ్చి ఎస్పీకి ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిరి డిఎస్పి సయ్యద్ అహ్మాద్ అజీజ్, సి హనుమంతప్ప సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కుంభాభిషేకం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో వెలసిన శ్రీసుందర సిద్ధివినాయక ఆలయంలో గురువారం కన్నుల పండుగ కుంభాభిషేక వేడుకలు జరిగింది. శ్రీసుందర సిద్ధి వినాయక ఆలయం నిర్మించి 14 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంతో పాటు కొత్తగా గోపురం, స్వామివారికి వెండి కవచం,కలస



నిర్మా ణం వంటి పనులను ప్రస్తుతం పూర్తిచేశారుఈ క్రమంలో ఆలయ నిర్వాహకులు కుంభాభిషేక మహోత్సవాలను నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కుంభాభిషేక మహోత్సవాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే, రుత్వికులు కుంభాభిషేక ప్రక్రియను ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఆసుపత్రి కమిటీ సభ్యులు,దాతలకు నిర్వాహకులు సాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి రిత్వికులు ఆశీర్వదించారు. పట్టణంలోనే నాయుడు మెస్ అధినేత సంతోష్ కుమార్ ఉభయ దాతగా వ్యవహరించి భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారి సురేష్, టిడిపి మాజీ మండల ధ్యక్షుడు పరమశివం, శివానందం, శశిమోహన్ నాయుడు, ఎంపిటిసి బాల సుందరం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



# సత్యవేడు నియోజకవర్గానికి ఉన్న అడ్డంకులు అన్నీ తొలగిపోవాలి

## - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్ష
## - సత్యవేడు విఘ్నేశ్వరుని ఆలయ మహా కుంభాభిషేకంలో ఎమ్మెల్యే

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గానికి అడ్డంకులు తొలగి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్షించారు. గురువారం ఉదయం సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎదురుగా ఉన్న శ్రీ విఘ్నేశ్వరుని ఆలయ మహా కుంభాబి షేకంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి సేవలో తరించారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన మహా కుంభాభిషేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులైయ్యారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలుకగా, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే కు ఆలయ మర్యాదలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా తన సత్యవేడు నియోజకవర్గంలో ప్రాచీన సుప్రసిద్ధ ఆలయాలు అయిన నాగలాపురం లోని శ్రీ వేదవల్లి సమేత శ్రీ వేదనారాయణ స్వామి దేవాలయం, సురుటపల్లి లోని శ్రీ మంగళా దేవి సమేత పల్లి కొండేశ్వర స్వామి ఆలయం, పిచ్చాటూరు మండలం రామగిరి లో వెలసిన శ్రీ మరగదాంబిక సమేత శ్రీ వాళీశ్వర స్వామి దేవాలయం, నారాయణవనం లోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అలాగే ప్రకృతి అందాలను ఒలకబోసే కైలాసనాథ కోన జలపాతం, ఆరె జలపాతం, ఉబ్బల మడుగు జలపాతం, సద్దికూడు మడుగు జలపాతం, సింగిరి కోన జలపాతం కొలువుండడం సంతోషంగా ఉందన్నారు. వీటన్నింటినీ అభివృద్ధి చేసే భాద్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దండి కుప్పం గురుకుల పాఠశాల హాస్టల్ వార్డెన్‌కు, వంట మనిషికి మెమో జారీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని దండుకుప్పం గురుకుల పాఠశాల హాస్టల్ వార్డెన్ బాలురు చేత పిండి రుబ్బించిన విషయంగా సోషల్ మీడియాలో హల్చల్ కావడంతో స్పందించిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు బుధవారం మెమో జారీ చేశారు.వివరాల్లోకెళ్తే కుప్పం నియోజకవర్గ శాంతిపురం మండలం దండి కుప్పం గురుకుల పాఠశాల నందు రాత్రిపూట పాఠశాలలో చదువుకునేటువంటి విద్యార్థుల చేత పిండి రుబ్బించడం కోసం రాత్రిపూట పిండి తీసుకుని ముగ్గురు విద్యార్థులు దండి కుప్పం రైస్ మిల్లు కు వెళ్లిన సంఘటన మీద స్థానిక దళిత నాయకులు చిత్తూరు జిల్లా కలెక్టర్, ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లడంతో, వారు నిన్నటిరోజు మెమోను వార్డెన్ సుధాకర్, శ్రీదేవిలకు అందించారు. ఒక్కరోజులో వాళ్లు వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారు.దళిత నాయకులు దేవరాజు మాదిగ, బాల చంద్రబాబు స్పందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి నియోజకవర్గంలో అన్ని హంగులతో సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలు ఉన్న కొంతమంది పాఠశాల సిబ్బంది చేసుకున్నటువంటి నిర్లక్ష్యం వల్ల, భోజనాలు సక్రమంగా లేక, పిల్లల చేత పనులు చేస్తూ, మొన్న రాత్రి పిండి రుబ్బించే విషయంలో రోడ్డుమీద వెలుతురు లేని సమయంలో విశ్వసర్పాలు గనక కరిచి ఉంటే ఆ బిడ్డల భవిష్యత్తు ఏమి అయ్యేది అని ప్రశ్నించారు.అందుకే సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గన్యంగా తగ్గిపోయిన విషయం ఆఖరికి ఆ పాఠశాలల మనుగడకే ప్రమాదం వచ్చే విధంగా ఉంది. కాబట్టి ఈ విషయాన్ని ఆషామాసిగా తీసుకోకుండా సంబంధిత వార్డెన్ మరియు వాచ్మెన్,అసలు పని చేయాల్సిన వంట మనుషుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రేపు వారిచ్చినటువంటి మెమోను సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సాంఘిక సంక్షేమ శాఖ ఆస్తులను కాపాడుకునే బాధ్యత తీసుకుంటామని దళిత నేత దేవరాజు, బాలచంద్రబాబు తెలిపారు.



# మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తిరుపతి పర్యటన ఖరారు

## - 12వ తేదీన తిరుపతిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న పూర్వ ఉపరాష్ట్రపతి

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తిరుపతి పర్యటన ఖరారైనట్లు, పూర్వ ఉపరాష్ట్రపతి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది. ఏప్రిల్ 12, 13 తేదీల్లో ఆయన తిరుపతిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఏప్రిల్ 12 ఉదయం హైదరాబాద్ నుంచి బయలు దేరి ఉదయం గం. 7.45 ని.లకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ఉదయం గం. 10-00 ని.లకు రేణిగుంట రోడ్ లోని కచ్ఛపి ఆడిటోరియంలో "ఒకే దేశం - ఒకే ఎన్నిక" సెమినార్ లో ప్రసంగిస్తారు. సాయంత్రం గం. 5-00 ని.లకు జాతీయ సంస్కృత విశ్వవి



ద్యాలయంలో హాస్టల్ బిల్డింగ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం గం. 6-00 ని.లకు జాతీయ సంస్కృత విద్యాలయంలోని ఇండోర్ ఆడిటోరియంలో గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంస్మరణ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఏప్రిల్ 13వ తేదీ ఉదయం గం. 8-20 ని.లకు రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాద్ బయలుదేరి వెళతారు.

# ఒలింపియాడ్ పోటీల్లో చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రాండ్ ప్రైజ్ గా ల్యాప్టాప్, ఫస్ట్ ప్రైజ్ గా ట్యాబె లను సొంతం చేసుకున్న చిత్తూరు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులను గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులలో మానసిక స్థైర్యం అలాగే ఆత్మవిశ్వాసం పెంపొందించే విధంగా వారిని తీర్చిదిద్దాలని విద్యలో సృజనాత్మకతను పెంపొందించాలని, శ్రీ చైతన్య సంస్థ అధ్యాపక బృందానికి సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ ఉమ్మడి జిల్లా ఏ.జీ.ఎం, జి.సురేష్, శ్రీ చైతన్య చిత్తూరు జిల్లా రీజినల్ ఇంచార్జ్ కె.చక్రధర్ , ప్రిన్సిపల్స్ వి.సాగరిక, జి.రేఖ, ఎం.రేణుక అకాడమిక్ కో-ఆర్డినేటర్, పి.రవికుమార్, మొహమ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య రాకుండా చూసుకోండి...



**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** రూరల్ మండలం ఉమ్మడి అవిలాల గ్రామపంచాయతీలో తాగునీటి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య రాకుండా అధికారులు చూసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సందర్భంగా గురువారం అవిలాల లింగేశ్వర్ నగర్ శ్రీనివాసపురం పంచాయతీలు ఆయన పర్యటించి, అవిలాల గ్రామపంచాయతీలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును ఆయన పరిశీలించారు. అనంతరం వేదంతపురం పంచాయతీలో మరో రెండు నూతన బోర్లు వేసి నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవిలాల సర్పంచ్ వెంకటరమణ, లింగేశ్వర్ నగర్ సర్పంచ్ కోటేశ్వరరావు, గాంధీ పురం సర్పంచ్ లక్ష్మి శివ, వేదంతాపురం సర్పంచ్ జనార్ధన్ యాదవ్, ఓటేరు సర్పంచ్ లక్ష్మీరాజా, శ్రీనివాసపురం ఉపసర్పంచ్ సునీల్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అత్తివరం లో ఇరు వర్గాల ఘర్షణ

– ఆయుధాలు, రాళ్లతో దాడులు –ముగ్గురికి గాయాలు

రెండు వర్గాల మధ్య ఘర్షణతో పరిస్థితి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని అతివరం గ్రామంలో ఇరువర్గాల ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. రెండు వర్గాలు గొడవకు దిగారు. రాళ్లు రువ్వుకున్నారు. కర్రలు, ఆయుధాలతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి హుటాహుటిన 108 అంబులెన్స్ ద్వారా నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని అత్తివరం సెజ్ లో రెండు వర్గాల మధ్య అధిపతి పోరు కొనసాగింది. ఈ ఆదిపత్య పోరు నేపథ్యంలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాటులకు దిగారు. దీనిలో పలువురికి గాయాలయ్యాయి. నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి ఓజిలి ఎస్సై కె స్వప్న చేరుకొని గాయపడ్డ వ్యక్తులను పరిశీలించారు. ఇరువర్గాలు ఒకరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి

- తరుచుగా నీటిని టెస్టింగ్ చేయాలి
- తాగు నీటి పైపులు లీకేజీ లేకుండా చూడాలి
- డి ఈ లు,ఏ.ఈ లు గ్రామాలలో పర్యటించాలి
- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ.విజయకుమార్,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావ్‌తో కలసి వేసవిలో తాగునీటి సమస్య లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు పై గ్రామీణ నీటి సరఫరా శాఖ డిడిలు, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు ఇవ్వాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి క్లీనింగ్ చేయాలని క్లీనింగ్ చేసే సమయంలో ఫోటోలు తీసి జిల్లా కలెక్టర్ పంపించాలన్నారు. అదేవిధంగా త్రాగునీటి పైపులు లీకేజీ ఉన్న వాటిని వెంటనే రీప్లేస్మెంట్ చేయాలన్నారు. డీ ఈ లు వారి పరిధిలోని మండలాల్లో పర్యటించి గ్రామాలలో నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఏఈలు మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీ తో సమయం చేసుకొని ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించాలని, తాగునీటి సరఫరా అయ్యే పైప్ లు మరమ్మత్తులకు గురి అయితే మురుగు నీరు కలసి కలుషితంతో రకరకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందన్నారు. నిరంతరం తాగునీటిని ల్యాబ్ ల కు పంపిణిచి టెస్టింగ్ చేయించాలన్నారు. ఏఈ లు, పంచాయతీ సెక్రెటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లతో సమన్వయం తో పని చేయాలన్నారు. 15 ఆర్థిక సంఘ నిధులతో చేసి పనులకు సంబంధించి బిల్స్ ను వెంటనే జడ్పీ కి పంపించాలన్నారు. జడ్పీ లో బిల్స్ వెంటనే క్లిరిన్స్ చేయాలని జడ్పీ ఏ ఓ ను ఆదేశించారు. అవదరమైన చోట బోర్లు వేసి ఉంటే మోటర్లు బిగించి వెంటనే విద్యుత్ శాఖ అధికారుల తో మాట్లాడి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. విద్యుత్ శాఖ ద్వారా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో గత 15 రోజుల వ్యవధిలో లీకేజీ అయిన 105 పైపులను గుర్తించి వెంటనే 105 లీకేజీ పైపులను సరిచేయడం జరిగిందని, 185 పంపు సెట్ లు మరమ్మత్తులను గుర్తించి 185 పంపు సెట్ లకు మరమ్మత్తులు చేపట్టామన్నారు. 2024 సంవత్సరం లో ట్రాన్స్పోర్టేషన్ ద్వారా 95 హ్యాబిటేషన్ లకు నీటి సరఫరా చేపట్టామని, గత 15 రోజులలో 17 గ్రామాలలో ట్రాన్స్పోర్టేషన్ చేయడం జరిగిందని,సి పి డబ్ల్యు ఎస్ ద్వారా విజయపురం,నింద్ర మండలాలలో 44 హ్యాబిటేషన్స్ లోని 21,722 జనాభాకు త్రాగునీరు ఇవ్వడం జరుగుతుందని ఎస్ ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ కార్యాలయం నుండి ఏ ఓ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ డి ఈ లు,ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే విజయశ్రీ



**సూళ్లూరుపేట మేజర్, న్యూస్:** నియోజక వర్గం పరిధిలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ, మండలాల లోని కొంత మంది రైతులకు వ్యవ శాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడి క్రింద వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్ర మానికి ముఖ అధిలుగా ఎమ్మెల్యే డా: ఎన్. విజయశ్రీ పాల్గొని రైతులకు,నాగళ్ళు, రోటా వేటర్లు, స్పేర్లు ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల పక్షి పాతిగా అంటూ రైతులకు కావలసిన వ్యవ శాయానికి సంబంధించిన పరికరాలు ను సబ్సిడితో రైతులకు పంపిణీ చేస్తూ రైతుల మన్ననలు పొందుతున్నారని అన్నారు. అంతే కాకుండ రైతు క్షేమమే ప్రభుత్వ లక్ష్య మన్నారు. ప్రజలకు అన్నం పెట్టె రైతన్నలు బాగుంటే దేశం బాగుంటుదని అలాంటి రైతుల కోసం ముఖ్య మంత్రి రైతుపక్షి సాతిగా ఉంటూ త్వరలో రైతులకు రైతన్న నేస్తం మంజారు చేయు నున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం అధికార ప్రతినిధి తిరు మూరు సుదాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, శ్రీనివాసులు నాయుడు, దేవాడి సుదాకర్ రెడ్డి, కొక్కు శంకరయ్య,ఎ.జి. గిషోర్, వ్యవ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి లోబిజెపి అసెంబ్లీ క్రియాశీలక సభ్యుల సమావేశం



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** బీజేపీ చంద్రగిరి అసెంబ్లీ క్రియాశీలక సభ్యుల సమావేశం వైసీఎంఆర్ కళ్యాణ మండపంలో నందు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్య నారాయణ రాజు జిల్లా బిజెపి అధ్యక్షుడు సా మంచి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్, మరియు జిల్లా ప్రధానకార్యదర్శి కే. వెంకటముని పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురువారం సుబ్రహ్మణ్యం యాదవ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి కేంద్రఅభివృద్ధి పథకాలను గ్రామలు కుతీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పుట్టుక మరియు పార్టీ ఏ విధంగాఎదిగిన ఎదిగిన విషయాన్ని ప్రస్తావించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీలో ఏ విధంగా ప్రజా ప్రతినిధులు గెలిచిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల మండల ప్రెసిడెంట్ లు, అన్ని మండలాల అధ్యక్షులుతో పాటు జిల్లా కార్యదర్శి హరినాథ్ రెడ్డి , శ్రీధర్ బాబు , చైతన్య రెడ్డి సునీల్ కుమార్, దీనదయాల్ నాయుడు, దొరస్వామి, కృష్ణమూర్తి, జనార్ధనాయుడు, ప్రభాకర్ నాయుడు, బీజేవైఎంఈశ్వర్, లక్ష్మీదేవి, బిజెపి సీనియర్ నాయకులు మునిగంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

– రాముల వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్త కండ్రిగ గ్రామంలో శ్రీ రామ నవమిని పురస్కరించుకొని శ్రీ కళ్యాణ సీతారామాయణంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. అదేవిధంగా విశిష్ట అతిథిగా ప్రాణయోగ ఆశ్రమం వ్యవస్థాపకులు కైలాస గురూజీ హాజరయ్యారు. కళ్యాణోత్సవానికి ఉభయ దాతలుగా మాజీ ఎంపీపీ తనికొండ కేసులు నాయుడు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు అన్నదానం జరిపించారు. అనంతరం ఉత్సవమూర్తులకు అర్చకులు కళ్యాణ్ ఉత్సవం తంతు పూర్తి చేశారు. కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు గ్రామస్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర హరిప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, దినేష్ నాయుడు, మహేష్ నాయుడు, బాల వీరయ్య నాయుడు, శంకర్ నాయుడు, సుందరం, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీని ఆదరించండి : ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రజలు ఆర్టీసీని ఆదరించాలని పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామంలో గురువారం నూతన బస్సు సర్వీసును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్టీసీని ఆదరించాలన్నారు. అనంతరం తీర్థం గ్రామ పంచాయతీ లోని 130 మంది లబ్ధిదారులకు ఇంటి నివేశస్థల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు డిపో మేనేజర్ స్వామి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీనారాయణ, తహశీల్దార్ మాధవరాజు, మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు తీర్థం పంచాయతీ దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీటీడీకి 100 సైకిళ్లు విరాళం

**తిరుమల. మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారికి గురువారం చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టీఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా సంస్థ 100 సైకిళ్లు విరాళంగా అందజేసింది. శ్రీవారి ఆలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో ఆ కంపెనీ ప్రతినిధులు సైకిళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ డిప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామ కృష్ణ, ఇన్ ఛార్జ్ డిఐ హరి బాబు పాల్గొన్నారు.



## కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే గురజాల జగన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం మధ్యాహ్నం కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిశారు. నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధులు కేటాయింపులపై కలెక్టర్ తో చర్చించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయాల్సిఉందని, ఆ మేరకు నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట తెదేపా చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్ ఉన్నారు.







## ఆగరాలలో మహిళలతో పులివర్తి సుధారెడ్డి ముఖాముఖి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆగరాల పంచాయతీలో మహిళలతో పులివర్తి సుధారెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా అగరాల పంచాయతీకి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి మహిళలు కర్పూర హారతులు పట్టి, గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను సుధా రెడ్డిఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొమ్మిది నెలల్లో ఆగరాల పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేసినట్టు ప్రజలకు వివరించారు. అనంతరంఆగరాల పంచాయతీలోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొని, ప్రజల నుండి అర్జీలను తీసుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మహిళలకుహామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపండి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. ఉదయం 10 గంటలకు కొల్లాగుంట గ్రామ పంచాయతి నందు పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో చంద్రమౌళి పర్యవేక్షించారు. మురికి కాలువలు శుభ్రం చేసి, పేడ దిబ్బలను జెసిబి యంత్రం ద్వారా ట్రాక్టర్ల సాయంతో దిబ్బలను పూర్తిగా తొలగించినట్లు తెలిపారు,అనంతరం గ్రామ సచివాలయమును తనిఖీ చేసి సిబ్బంది హాజరు మరియు ప్రభుత్వం చేపడుతున్న సర్వేలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గురువారం కోగిలేరు, పెద్దపంజాణి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించారు. కోగిలేరు పంచాయతీలో బసవరాజుల కండ్రిగ గ్రామం వద్ద రోడ్డు పక్కన గల గార్బేజ్ హిప్స్ తొలగించారు.



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రోడ్డు పక్కల గల చెత్త దిబ్బలను తరలించాలని పారిశుద్ధ్య కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా నిర్వహించాలని పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి పంచాయతీ కార్యదర్శులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంచినీటి ట్యాంకుల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాలన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ ఈవోపీఆర్డీ శారదా దేవి, కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, పెద్దపంజాణి మరియు కోగిలేరు గ్రామపంచాయతీ కార్యదర్శులు లత, సుజాత పాల్గొన్నారు.



## కావనూరు జాతర మహెూత్సవంలో ఎమ్మెల్యే భాను

**నగరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం నింద్ర మండలం కావనూరు జాతర మహెూత్సవంలో నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు అనంతరం గ్రామ పెద్దలు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.

## ట్రైన్ నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అక్కంపేట – సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ల మధ్య ఎగువ దిగువ రైలు మార్గంల మధ్యలో సుమారు 30–35 సంవత్సరంల వయసు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు నుండి జారి పడి చనిపోయినట్లుగా, అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతుడు నీలం రంగు డిజైన్ కలిగిన పొడవు చేతులు చొక్కా, మరియు నలుపు రంగు షార్టు ధరించి ఉన్నాడు, మృతుడు శవమును సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రి మార్చురుకి తరలించడమైనది, సూళ్లూరుపేట జి ఆర్ పి ఓ పి ఆర్ పి హెచ్ సి. కె. శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఎవరైనా వివరాల తెలిసినవారు ఈ కింది ఫోన్ నెంబర్లకు 7036043535, 9573245266 తెలపాలని కోరారు.



## జాబ్ మేళాలో 13 మంది ఎంపిక



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 13 మంది ఎంపిక అయినట్లు వెలుగు ఏబీఎన్ సుబ్రహ్మణ్యం తెలిపారు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఎంపికను నిర్వహించారన్నారు మండలం నుంచి 53 మంది యువతీ యువకులు హాజరుకాగా వారిలో 13 మంది ఎంపికయ్యారన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్ట్ ప్లేస్మెంట్ ట్రైనర్ లోకేష్ సీసీలు జాబ్స్ కోఆర్డినేటర్ రెడ్డమ్మ పాల్గొన్నారు.

# నగరిలో వన్ సైడ్ పార్కింగ్ నిబంధన అమలు

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వన్ సైడ్ పార్కింగ్ నిబంధన అమలు జేస్తున్నట్లు డీఎస్పీ అబ్దుల్ మొహమ్మద్ నజీజ్, నగరి సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ తెలిజేశారు. నేటి నుండి నగరి పట్టణం లోని పల్లిపట్టు రోడ్డు లోనీ టవర్ క్లాక్ జంక్షన్ నుండి కొత్తపేట నందు వున్న వినాయకస్వామి గుడి వరకు మరియు ప్రకాశం రోడ్డు లోనీ టవర్ క్లాక్ జంక్షన్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రజల మరియు వాహన దారుల సౌకర్యార్థం నేటి నుండి వన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకోసం వన్ సైడ్ పార్కింగ్ బోర్డు లను ఏర్పాటు చేయడం జరిగింది. ఒకరోజు ఒక వైపు, మరుసటి రోజు మరో వైపు వాహనాలు పార్కింగ్ చేసుకోవలెను. కావున ప్రజలు/వాహన దారులు ఈ మార్పు ను గమనించి వన్ సైడ్ పార్కింగ్ రూల్ ను పాటించి పోలీస్ వారికి సహకరించ వలసింది గా కోరడమైనది. ఇప్పటి నుండి వారం రోజుల వరకు వాహన దారులకు అవగాహన కల్పించడం




జరుగుతుంది.రానున్న రోజుల్లో మున్సిపల్ ఆఫీస్ నుండి ఓం శక్తి గుడి వరకు కూడా వన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## నవధాన్యాల సాగు శ్రేయోదాయకం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** నవధాన్యాల సాగు శ్రేయోదాయకమని వెలుగు ఏపిఎం సుబ్రహ్మణ్యం అన్నారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రైతు సాధికారత సంస్థ ఆధ్వర్యంలో నవధాన్యాల సాగుపై రైతు సమాఖ్య వెలుగు మహిళలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మండల వ్యాప్తంగా 146 రైతు మిత్ర సంఘాలు కాగితలో మహిళా రైతులు ఉన్నారన్నారు వారందరికీ ప్రతినెల నవధాన్యాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంతో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంపొందించడం వల్ల సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు అనంతరం ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ నిషార్ అహ్మద్ ఎఫ్ బి ఓ ఏపిఎం నీరజ ఎన్ ఎఫ్ ఏ మహేష్ ఎంటీ రెడ్డి కుమారి లోకేష్ రెడ్డమ్మ రైతు వెలుగు సంఘాల మహిళలు పాల్గొన్నారు.






## స్వమాక్స్ కార్యాలయంలో మహాత్మ జ్యోతి రావుపూలే జయంతి

చంద్రగిరి, మేజర్ న్యూస్: చంద్రగిరిలోని స్వర్ణముఖి మహిళా పరస్పర సహాకార సంఘం కార్యాలయం లోమహాత్మ జ్యోతిరావుపూలే 198వ జయంతి వేడుకలను గురువారం స్వమాక్స్ అధ్యక్షురాలు శివకుమారి అధ్యక్షతన జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వమాక్స్ సిఇఓ సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే అందరికీ విద్య, సామాజిక న్యాయం కొరకు జీవితాంతం పోరాడిన మహా గొప్ప వ్యక్తిగా, భారతదేశంలో బడుగు, బలహీనవర్గాలవారికి ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి యువకులు, రాజకీయ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో సాంఘిక న్యాయం కొరకు నడవాలని కోరారు. మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో జన్మించి భారతదేశంలో బడుగు, బలహీనవర్గాలకు సామాజిక న్యాయం కొరకు దిక్సూచిగా నిలిచారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ అధ్యక్షురాలు శివకుమారి, కార్యవర్గ సభ్యులు షర్మిల, నారాయణమ్మ, పద్మశ్రీ, జగదీశ్వరి మరియు సిఇఓ సంగీతం విశ్వనాథ్ సిబ్బంది రామనాథరెడ్డి, సుబ్రమణ్యం, ఉమ, జయరామరెడ్డి, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకి ట్రాఫిక్ సమస్యలు పై అవగాహన

**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వున్న రోడ్డు మరియు వీధి చిరు వ్యాపారులతో నగరి పోలీస్ స్టేషన్ నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ట్రాఫిక్ సమస్యలు, రోడ్ పైన ఎక్కడ పడితే అక్కడ పెట్టుకొని వారి వ్యాపారం చేస్తున్నారు కానీ ట్రాఫిక్ గురించి ఎవ్వరూ పట్టించుకోవట్లేదు అని, ఎక్కువ తోపుడు బండ్లు రోడ్ పైన పెట్టీ ట్రాఫిక్‌కి ప్రజలకి ఇబ్బంది గురి చేస్తున్నారని, వారు చేస్తున్న పొరపాటును వారికి తెలియజేసి, పట్టణ ఇబ్బంది చట్టంలో వున్న రూల్స్, శిక్ష గురించి వారికి తెలిపారు. పోలీస్ వారికి సహకరించ వలసినదిగా వారికి అర్థం ఐయే విధంగా తెలియజేసారు.



## ప్రమాదపుటంచుల్లో విద్యుత్ తీగలు

- స్థానికులకు, వాహనాలకు తగిలేలా కిందకు వాలాయి



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ప్రభుత్వ వైద్య అధికారులు, విద్యుత్ అధికారులు పర్యవేక్షణ లోపం వలన పూతలపట్టులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ తీగలు స్థానికులకు అందేలా అంబులెన్స్‌కు మరి ఇతర వాహనాలకు తగిలేలా విద్యుత్ తీగలు ఉన్నాయి విద్యుత్ తీగలు ఏడు లేక ఎనిమిది అడుగులు ఎత్తులో ఉండడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక రోజుకి వందల సంఖ్యలో చికిత్స కోసం వస్తుంటారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది రోగులకు చికిత్స మాత్రమే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల ఎలాంటి పరిస్థితులు పరిశీలించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు కూడా విద్యుత్ పోల్స్ విద్యుత్ లైన్లను గమనించి సరి చేసుకోవాలని రోగులు స్థానికలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రమాదాల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## జనరిక్ మందులను ప్రజలకు తక్కువ ధరకే అందజేయండి

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కె.నారాయణ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జనరిక్ మందులను ప్రజలకు మరింత తక్కువ ధరకు అందజేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కె. నారాయణ ఎస్బిఐ మెడికేర్ అధినేత కె.వి. చౌదరికి సూచించారు. గురువారం స్థానిక తిలక్ రోడ్ లోని ఎస్బిఐ మెడికేర్ సంస్థను డాక్టర్ కె.నారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా మిడికేర్ అధినేత కెవి. చౌదరి,లోకేష్ చౌదరి డాక్టర్ నారాయణను సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నారాయణ మందుల షాపు మొత్తం తిరిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తగ్గింపు (డిస్కౌంట్) ధరలతో సేవ చేయడం మంచిదే అన్నారు. అదేవిధంగా జనరిక్ మందులను తక్కువ ధరకు ప్రజలకు అందజేయాలని కోరారు.జనరిక్ మందులను ప్రభుత్వం ఆదరించాలని అన్నారు. అదేవిధంగా జనరిక్ మందులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అన్ని మెడికల్ షాపుల్లో జనరిక్ మందులు ఎస్బిఐ మెడికల్ లో సామాన్య,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరలు ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణతో పాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మద్రాస్ బాబు వర్ధంతి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల అన్న క్యాంటీన వద్ద గురువారం మండల టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బాలాజీ నాయుడు, కార్యాల కార్యదర్శి కిట్టు ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ టిడిపి పార్టీకి మద్రాస్ బాబు ఎనలేని సేవ చేశారని, ఆయన లేని లోటు ఇప్పటికి జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు,. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ మాజీ ఎంపిటీసీ తుమ్మల సాంబశివ నాయుడు, టిడిపి నాయకులు, నాగరాజ్ యాదవ్, జయదేవ నాయుడు, గురు స్వామి నాయుడు, అర్జున్ గౌడ్, వాసు దేవ రెడ్డి, గోపి, బాల సుబ్రహ్మణ్యం, గోవింద గౌడ్, దొరబాబు, రామ్మూర్తి నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అకాల వర్షం, ఉక్కపోత నుంచి ఉపసమనం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రాపురం, చంద్రగిరి మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అనుపల్లి పంచాయతీ, నెమళ్ళగుంట పల్లెలో కొబ్బరి చెట్టు పై పిడుగు పడడంతో మంటలు వ్యాపించాయి. కొన్ని ప్రాంతాల్లో మామిడి పూత, పిందెలు నేల పాలయ్యాయి. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో ఉక్కపోత నుంచి తాత్కాలిక ఉపసమనం లభించింది.

## వన్ టౌన్ సిఐని కలసిన బిజెపి నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమించబడిన సర్కిల్ ఇన్స్పెక్టర్ యం మహేశ్వర్‌ని బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ఇతర బిజెపి నాయకులు గురువారం కలిసి దుశ్శాలువతో సత్కరించారు. శ్రీరామనవమి రోజున శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీ విజయవంతం కావడంలో పోలీసు శాఖ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతపోల రామ్మూర్తి, కరుణాకర్ సిద్దు, సునీల్ కుమార్, రాసం ఉదయ్, హేమంత్ చౌదరి, రెడ్డి మస్తాన్, షంషేర్ భాషా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## రాజీవ్ నగర్‌లో తాగునీటి సౌకర్యం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో గల ఎస్టి కాలనీలో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ పైపులైను ఏర్పాటు చేసి ఆ కాలనీ వాసులకు నీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ గత రెండు నెలలకు ముందు రాజీవ్ నగర్‌లో రెండు బోర్లు కూడా వేయడం జరిగిందని తొందర్లో రాజీవ్ నగర్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, శేఖర్, రాజీవ్ నగర్ కాలనీ వీఆర్వో, రాజీవ్ నగర్ వాసులు గురవయ్య ,సురేష్ , అమరావతిమ్మ, తులసమ్మ, అరుణ్, శివ, చెంచయ్య, రమేష్, ఎస్టి కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని భాసిం గారు కుప్పం గ్రామ నందు ఉంటూ రైల్వే మేస్త్రి అర్జున్ వద్ద కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమిళనాడు రాష్ట్రం రెడ్ హిల్స్ కి ప్రాంతానికి చెందిన సుబ్రమణి (50) వంట సరుకులు తీసుకొని జాతీయ రహదారిని దాటుతుండగా చెన్నై నుండి నెల్లూరు వైపు వెళ్లే టెంపో వ్యాన్ అతివేగముగా వచ్చి ఢీకొనడంతో సుబ్రమణి రోడ్డు మీద పడి తలకు ఒంటిమీద లోగాయాలు రక్త గాయాలు అయ్యి అక్కడకక్కడే మృతి చెందినట్లు పై విషయాన్ని మృతుడు కుమారుడు విజయ్ తడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తడ ఎస్సై కె కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజక వర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 39వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, వెంకటరమణ యాదవ్, దినేష్ సురేష్, లక్ష్మణ్, ముని చంద్ర, దినేష్ సాయి, చందు, నవీన్, వెంకటయ్య, రాజా, వీర మహిళలు, లక్ష్మి, రాజ్యలక్ష్మి,శారద, గాయత్రి ,బత్తేమ్మ, పాల్గొన్నారు.

## రైల్వే డబుల్ లైన్ కు కేంద్రం ఆమోదం : జిల్లా టిడిపి, బిజెపి నాయకులు



తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని జిల్లా టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ అన్నారు. గురువారం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చిత్తూరు టీడీపీ జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద్ రావు కృషిలో భాగంగా కేంద్ర రైల్వే శాఖ మంత్రికి లిఖితపూర్వకంగా లేక ఇచ్చి విజ్ఞప్తి చేయడంతో తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ కు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపిందని, తిరుపతి-కాట్పాడి వయా చిత్తూరు రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్రం 1,332 కోట్లు మంజూరు చేసిందని, 104 కి.మీల డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసిందని, తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు కు కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు హామీ ఇచ్చారు. ఈ విషయంగా పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రిని కలిసి తిరుపతి కాట్పాడి డబుల్ లైన్ ఏర్పాటు విషయంగా ప్రస్తావించడంతో కేంద్రం ఈ పనులకు ఆమోదముద్ర వేసిందని, చిత్తూరు అభివృద్ధికి కీలక అడుగులు గతంలో చిత్తూరు రైల్వే స్టేషన్ లో ఆగని ఎక్స్ప్రెస్ రైళ్ళు జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వేస్టేషన్లో కాగనున్నాయని, పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తి ఆలయం, కాణిపాకం, గోల్డ్ అండ్ టెంపుల్ వంటి ఆలయాలను సందర్శించాలనుకునే భక్తులకు, కేంద్ర రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయం సౌలభ్యంగా మారింది. అంతేకాకుండా తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ తో టూరిజం హబ్ గా మారే అవకాశం ఉందని, జిల్లా కేంద్రమైన చిత్తూరు జిల్లా రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలుపుదల చేసి, ప్రయాణికులకు వెసులుబాటు కల్పించాలని, తిరుపతి కా ట్పాడి రైల్వే డబుల్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖామంత్రికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విజ్ఞప్తి చేయడంతో పాటు, పార్లమెంట్లో ప్రస్తావించడం, లిఖితపూర్వకంగా సమర్పించిన వినతికి, కేంద్ర రైల్వే శాఖ సానుకూలంగా స్పందించింది. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విన్నపాన్ని మన్నించిందని, తిరుపతి -కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, శీతల బోగీ వల్ల రైల్వే రవాణాకు ప్రాధాన్యత పెరుగుతుందని,రైతులు పండించే పంటలను నిల్వ చేసుకుని సుదూర ప్రాంతాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని, డీజిల్ వాడకం తగ్గి వాతావరణం, ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడుతుందని, రాయలసీమను అన్ని రకాల అభివృద్ధి చేయాలని లక్ష్యంతో రైల్వే లైన్ డబ్లింగ్ కేంద్రం ఆమోదముద్ర వేయడం అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు రాష్ట్ర మాజీ ఎమ్మెల్యేలు, ధన శేఖర్, గణేషన్, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరు శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ రాజశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

## ఎమరాల్స్ "స్పార్క్ ఆఫ్ ది ఇయర్"గా రమ్య..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎమరల్స్ "స్పార్క్ ఆఫ్ ది ఇయర్"గా డిగ్రీ బిఎస్సి చదువుతున్న విద్యార్థిని రమ్య ప్రథమ స్థానం లో నిలిచింది. బుధవారం రాత్రి స్థానిక ఎల్ఐసి రోడ్డులోని ఎమరాల్డ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు స్పార్క్-25 పేరిట"స్పీచ్ కాంపిటీషన్" నిర్వహించారు. ఈ పోటీలలో 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు వీడియో ప్రజెంటేషన్, ఎక్స్ ఎన్స్పోర్, గ్రూప్ డిస్కషన్, తదితర విభాగాలలో విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు.ఇందులో 12 మంది విద్యార్థులు ఫైనల్స్ కు అర్హత సాధించారు.ఈ ఫైనల్ పోటీలలో ప్రతి విద్యార్థి నేటి ప్రపంచ పరిస్థితులకు సంబంధించి పవర్ ఆఫ్ స్మాల్ హ్యాబిట్స్,ఆర్ట్ ఆఫ్ లిజనింగ్, ఇంపార్టెన్స్ ఆఫ్ లోకల్ లాంగ్వేజెస్, ఇంపార్టెన్స్ ఆఫ్ మ్యూజిక్ ఇన్ లైఫ్ తదితర అంశాలపై తమ సందేశాన్ని అందజేశారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన రమ్యకు 5000 రూపాయల నగదు బహుమతి, ఉత్తమ ప్రశంసా పత్రం అలాగే షీల్డ్ ను, ద్వితీయ సంవత్సరం బీకాం విద్యార్థిని మోహిత అనే విద్యార్థిని ద్వితీయ బహుమతి సాధించి 3000 రూపాయల నగదు బహుమతి, ఉత్తమ ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ ను,ద్వితీయ సంవత్సరం బిబిఏ చదువుతున్న విద్యార్థిని సాయి కీర్తన తృతీయ స్థానం సాధించి వెయ్యి రూపాయల నగదు బహుమతి, ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ ను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న యువరాజ్ కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాధ్ విజేతలను అలాగే పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారు అత్యుత్సాహంగా స్థిరపడాలని కోరారు. తమ కళాశాలలో ఇటువంటి వినూత్న కార్యక్రమాలు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లుగా వారు తెలియజేశారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణయతగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీరామ్ బాబు మరియు పాల్ సుధాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం, ప్రిన్సిపాల్ జాఫర్ వల్లి,అధ్యాపకులు భాను కిరణ్,గ్రేస్ వినీల,వసుంధర, అలాగే విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:




## బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సింగరాజు బాలసుబ్రమణ్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా కాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి పట్టణం పురోహితులు సింగరాజు బాల సుబ్రహ్మణ్యంని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య పురోహిత విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## వైకాపా కార్యకర్త కుటుంబానికి మాజీ ఉపముఖ్యమంత్రి పరామర్శ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డీయం పురం గ్రామానికి చెందిన భాస్కర్ భార్య అముద గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా గురువారం పెద్ద కర్మక్రియల కార్యక్రమంలో భాస్కర్ కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి అన్ని విధాల ఆదుకుంటామని ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ నాయకులు వెంకటరత్నం, ఎంపీటీసీ ధన శేఖర్, లక్ష్మయ్య, మోహన్ రెడ్డి, రవి, ఎడ్విడ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తపై చర్యలు తీసుకోండి -



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** వైసీపీ అధినేత మాజీ సీయం వై.యస్ జగన్ మోహన్ రెడ్డి భార్య వై.యస్ భారతిని ఉద్దేశించి సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై పోలీస్ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని వై.యస్.స్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు.ఈ మేరకు అయన గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కె.నాగరాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత తొమ్మిది నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక మాధ్యమాలలో పెట్టిన పోస్ట్ లపై అనేకరమైన కేసులు నమోదుఅయ్యాయన్నారు.రాష్ట్రములో ఉన్న పోలీస్ శాఖ మహిళలపై అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి పై సోషల్ మీడియాలో అనేక పోస్టులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అదేవిదంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై ను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి బెల్లపు వెంకట రాఘవ రెడ్డి,వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం,పునబాక ఎంపిటిసిలు కన్నలి కుమార్ స్వామి,చిల్లకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, నాయకులు పివి రమణా రెడ్డి,చింతకాని మధు సూదన్ నాయుడు, కట్టా బాలసుబ్రహ్మణ్యం,కుదిరి చక్రపాణి, ఎల్లు మోహన్, సాగి జితేంద్ర, కన్నలి బాలాజీ, అట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఉదయం ఆస్థానం చేపట్టారు.

**వైభవంగా స్నపనతిరుమంజనం...** వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు భూసమేత మలయప్పస్వామి వారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం (గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటితో శంఖధార, చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా చేపట్టారు.





తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.

**ఈరోజు స్వర్ణరథోత్సవం...** వసంతోత్సవాల్లో రెండవ రోజైన ఏప్రిల్ 11న ఉదయం 8 నుండి 10 గంటల వరకు శ్రీభూ సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈఓ లోకనాథం, పేష్కార్ రామ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ టీం

**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి వారిని అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయకుడు నందమూరి కల్యాణ్ రామ్, ప్రముఖ సినీ నటి విజయశాంతి, చిత్ర దర్శక నిర్మాతలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. నందమూరి కల్యాణ్ రామ్, విజయశాంతిని చేసేందుకు భక్తులు ఆసక్తి చూపారు. సెల్ఫీలు, ఫొటోలో దిగేందుకు ఎగబడ్డారు. దర్శన అనంతరం ఆలయం వెలుపల విజయ శాంతి మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. 18వ తేదీ అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా విడుదల కానుందని చిత్రం ఘనవిజయం సాధించాలని అన్నారు. అనంతరం కళ్యాణ్ రామ్ మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి దర్శనం ఎంతో ఆనందంగా ఉందదని 18న విడుదల అవుతున్న సినిమాకు ప్రేక్షకులు ఆదరించే విధంగా శ్రీవారు ఆశీర్వచనాలు ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న తాజా చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' చిత్రం చిత్రీకరణ పూర్తి అయింది. 18 న చిత్రం విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా చిర్ర బృందం పలు ప్రాంతాల్లో పర్యటన చేస్తూ వస్తుంది.



# మార్షల్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** శారీరక మానసిక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గురువారం ఆయన వీ.కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభించారు. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందిన పలువురు చిన్నారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్రీడలతోపాటు మార్షల్ ఆర్ట్స్ వై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఆడపిల్లలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై మక్కువ పెరిగేలా చూడాలని తద్వారా వారికి ఆరోగ్యంతో పాటు పలు అంశాలలో అవకాశాలు లభించేందుకు వీలుంతుందన్నారు. అకడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలమనేరు బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ, ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, ఖాజా, నాగరాజు, మదన్, కిరణ్, శ్రీధర్, రమేష్,సురేష్ సుధాకర్, మోహన్, రామూర్తి పాల్గొన్నారు.



# 16వ ఆర్థిక కమిషన్ ఈనెల17, 18 జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 16వ ఆర్థిక కమిషన్ ఈ నెల 17, 18 రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 16వ ఆర్థిక కమిషన్ పర్యటన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16వ ఆర్థిక కమిషన్ రెండు రోజులు పర్యటించనున్నారని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని తెలిపారు. 17వ తేది ఉదయం 11 గంటలకు ఆర్థిక కమిషన్ 15 మంది డెలిగేట్స్ తిరుపతి ఎయిర్పోర్ట్‌కు చేరుకోనున్నారని, ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ పగడ్బందీగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్)రవి మనోహర చారి, డిఆర్ఓ నరసింహులు, జడ్పీ సీఈఓ రవి కుమార్ నాయుడు, సిపిఓ ప్రేమచంద్ పాల్గొన్నారు.




# పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచనలను కోరుతూ ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని (రిటైర్డ్) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని(రిటైర్డ్)తో కలిసి మేథో మథన కార్యక్రమంలో పాల్గొనగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జెసి శుభం బన్సల్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్ఓ నరసింహులు, పంచాయితీ రాజ్ శాఖ, మునిసిపల్ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ తదితర సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఆం.ప్ర సిఈసి కమిషనర్ నీలం సాహ్ని మాట్లాడుతూ రానున్న పంచాయితీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఈవిఎంల వినియోగంపై పరిశీలిస్తున్నామని, వాటి సాధ్యా సాధ్యలపై అధికారుల సూచనలు సలహాలను ఆహ్వానిస్తూ చర్చించారు. అంతే కాకుండా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, భద్రత బలగాలు, మానవ వనరులు, బడ్జెట్ తదితర అంశాలపై ముందస్తు అంచనాలతో ప్రణాళికలు సిద్ధం కావలసి ఉంటుందని ఆం.ప్ర రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఐఏఎస్ (రిటైర్డ్) తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఐఏఎస్ (రిటైర్డ్) మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు.




కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పంచాయితీ, మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వారి సూచనలు ఎంతో విలువైనవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవి మనోహరాచారి, జిల్లా పంచాయతీ అధికారి ని సుశీల దేవి, డిప్యూటీ కమిషనర్ తిరుపతి మున్సిపాలిటీ అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్య కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు యాదవ్, కృష్ణ స్వామి రాజు, సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైనది

**– డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్**

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** ఉపాధ్యాయ వృత్తి ఆదర్శవంతమైందని ఆ వృత్తి స్వీకరించేవారు చేయాలని బాధ్యతాయుతంగా పనిచేయాలని డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ అన్నారు. కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థలో 2023 2025 సంవత్సరం కోర్సు పూర్తిచేసి వెళుతున్న ఛాత్రోపాధ్యాయుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసుకుని ఛాత్రోపాధ్యాయులు దీక్ష పట్టుదలతో చదివి ప్రభుత్వం నిర్వహించబోవుతున్న డీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలని ఆకాంక్షించారు. డైట్ కళాశాలకు గొప్ప చరిత్ర ఉందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఉత్తమ ఉపాధ్యాయులుగా మెలగాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్ రాజు, మహమ్మద్ రఫీ, రెడ్డి వెంకటరమణ, దేవ ప్రసాద్, నిర్మల సునీత నాగరాజు నాయక్ శ్రీనివాస్ రెడ్డి చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ఓ వివాహానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. మండలంలోని కాగతి పంచాయతీ ఎనమసానిపల్లికి చెందిన వైకాపా నాయకుడు కుమారుడు గిరినాథ్ రెడ్డి గౌతమిల వివాహానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు మాజీ ఎంపీపీలు అంజిబాబు విక్కినమ్మ వైకాపా నాయకులు కళ్యాణ్ భరత్ రవిచంద్ర రెడ్డి నాగరాజురెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** నూతన వధూవరులను మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు ఆశీర్వదించారు. నాగిరెడ్డి కళ్యాణ మండపంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ దేవలపల్లి హరినాథ రెడ్డి కుమార్తె జాహ్నవి, ఐరాల మండలం, దిగువ కామి నాయన పల్లెకు చెందిన బాలకృష్ణా రెడ్డి కుమారుడు శరశ్చంద్రసాయి రెడ్డి వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలన కోసమే పి 4 మంత్రం

**- రాష్ట్రఅధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆర్థిక అసమానతలు తగ్గించి, సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి. స్వర్ణాంధ్ర - 2047 విజన్లోని పది సూత్రాల్లో మొదటిది.. జీరో పావర్టీ– పేదరిక రహిత సమాజం. పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన విధానమే ఈ పీ4 మోడల్ ను ఏర్పాటు చేసినట్టు అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ అంటే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో పాటుగా ప్రజలను కూడా భాగస్వామ్యం చేయడమే ఈ పీ4 ఉద్దేశం అని,దేశంలో ఇప్పటి వరకూ ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్య విధానం ఉండగా.. అందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలనేదే సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన.దేశంలో సంపద సృష్టి జరుగుతున్నా అది కొందరి చేతుల్లోనే ఉండిపోతుంది. ఈ పీ4 విధానం అమలు చేస్తే అట్టడుగు వర్గాలు అభ్యున్నతికి తోడ్పడి ఫలితంగా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుంది.దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలంటే ఇదే మార్గమని జులైలో ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ సమావేశంలో చంద్రబాబునాయుడు ఈ విధానం గురించి ప్రతిపాదించారు.పేదరికం కారణంగా సమాజంలో ఏ ఒక్కరు వెనుక బడకుండా రాష్ట్రంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు, సామాజిక భద్రతను కల్పించడం, ఎటువంటి లింగ బేధం లేకుండా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అవకాశాలను కల్పించడం ఈ విధానం ముఖ్య ఉద్దేశం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది జీవితాలు మారాయి. వీరి స్థితి గతులను మార్చేందుకు, సమాజాన్ని శక్తిమంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పీ–4 విధానాన్ని తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపు మాపాలనే లక్ష్యం నెరవేరుతుంది. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీ తో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు.. అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి, పైకి తేవాలి.ఎవరు ఎక్కడ స్థిర పడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఓ కుటుంబానికో, సమూహానికో, గ్రామానికో, ప్రాంతానికో చేయూత అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. పొరుగువారికి సాయం చేయడం ద్వారానే ఆయా వ్యక్తుల విజయాలకు సార్థకత చేకూరుతుంది. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలిచ్చాయి. నాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున ముందుకొచ్చి, అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు.నేడు కూడా అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిస్తున్నారు.



## ప్రజాస్వామిక విప్లవ నిర్మాణానికి తుది శ్వాస వరకు పోరాడిన యోధుడు పైలా వాసుదేవరావు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రైతాంగ సాయుధ పోరాట యోధుడు,పీడిత ప్రజల విముక్తి కోసం,నూతన ప్రజాస్వామ్య విప్లవ నిర్మాణానికై తుది శ్వాస వరకు శ్రమించిన మహానేత కామ్రేడ్ పైలా వాసుదేవరావని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి.వెంకటరత్నం నివాళులర్పించారు. ఈనెల 11న కామ్రేడ్ పైలా వాసుదేవరావు 15వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల పైలా వాసుదేవరావు ఆకర్షితుడై 1953లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా చేరారని అన్నారు.1967 లో జరిగిన శ్రీకాకుళ రైతాంగ ఉద్యమంలో ఆయన చూపిన పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. తీవ్రమైన నిర్బంధాల మధ్య పార్టీని నిలబెట్టిన వారిలో పైలా వాసుదేవరావు ముఖ్య నేతని చెప్పారు. పార్టీలో కీలక బాధ్యతలను నిర్వహించి తన తుదిశ్వాస వరకు అంకిత భావంతో పనిచేశారని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలను సమరశీల పోరాటాలకు సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు.ఇదే పైలా వాసుదేవరాలకు నిజమైన నివాళులని తెలిపారు.ఈనెల 13 న శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగే కామ్రేడ్ పైలా వర్ధంతి సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు తిరుపతి నగర కన్వీనర్ పి.లోకేష్,నాయకులు కుడుం విజయ్ కుమార్, పి ఓ డబ్ల్యు కన్వీనర్ అరుణ, ఏపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి నగర అధ్యక్షురాలు ఆర్.సుజాత,అలాగే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ, సర్వే శాఖల సేవలను అందించుటకు ఫలవంతంగా వర్క్ షాప్

**– వర్క్ షాప్ నందలి సూచనలు, సలహాలు సీసీఎల్ఎ కి నివేదిస్తాం**

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** పీజీఆర్ఎస్ నందు ముఖ్యంగా భూ సంబంధిత రెవెన్యూ, సర్వే అంశాల సమస్యలపై ప్రజల నుండి ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, రెవెన్యూ సర్వే శాఖలు అందించే సేవలు ప్రజల సంతృప్తి మేరకు అందిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనాలతో కలిసి పలువురు ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా సర్వే అధికారి అరుణ్, తహశీల్దార్లు, సర్వేయర్లు విఆర్ఓ తదితరులకు రెవెన్యూ, సర్వే అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నందు ల్యాండ్ అలియనేషన్, సెక్షన్ 22 A, భూముల క్రమబద్ధీకరణ, అసైన్మెంట్, ఆర్ఓఆర్ వెబ్ ల్యాండ్ సమస్యలు, ఫ్రీహోల్డ్ , ఇనామ్/ఎస్టేట్ తదితర భూ సంబంధిత, రెవెన్యూ, సర్వే సమస్యలపై CCLA ఆదేశాల మేరకు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు రెవెన్యూ సేవలు మరింత పారదర్శకంగా, నిష్పాక్షికంగా, విస్తృతంగా ఎలాంటి భూ వివాద రహితంగా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించుటకు రెవెన్యూ శాఖలో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించిన నేపథ్యంలో సీసీఎల్ఎ నిర్దేశాల మేరకు ప్రస్తుతం ఉన్న జీ.ఓ లు, మార్గదర్శకాల స్థానే ఏమైనా అవసరమైన మార్పులు చేర్పుల కొరకు వర్క్ షాప్ నిర్వహించి సూచనలు పంపాలని తెలిపిన నేపథ్యంలో, నేడు వర్క్ షాప్ నందు విస్తృతంగా మేధో మథనం ద్వారా పలువురిచే సూచించబడిన సూచనలు సలహాలను తీసుకుని సిసిఎల్ఎ కి కాన్సాలిడేట్ చేసి పంపునన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రోజ్ మండ్, సుధారాణి, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్డీవోలు రామ్ మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, పలువురు తహసీల్దార్లు, సంబంధిత కలెక్టరేట్ సిబ్బంది, ఆర్ఐ, విఆర్ఓ లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.





# మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా మబ్బు సూర్యనారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతిలోని హెూటల్ విక్రమ్ రాజ్యలక్ష్మి సమావేశ మందిరం నందు గురువారం 63 మంది మహిళలకు మూడు నెలలుగా ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మబ్బు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికీ 230 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణను తమ ట్రస్టు ద్వారా నేర్చుకున్నారని, దీంతో మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధితో కుటుంబాలకు ఆసరాగా ఉంటారని తెలిపారు. ఇంకా తమ ట్రస్టు ద్వారా మంచి మంచి సామాజిక కార్యక్రమాలు చేపడతామన్నారు. డిఎస్పి శ్రీలత ట్రస్టు ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, శ్రీ శక్తి యాప్ గురించి మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెట్విన్ సీఈవో మోహన్ కుమార్, బి యన్ రెడ్డి, తులసి, ప్రియా, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల లోతులో మూడు ఇంచులు నీళ్లు రావడం మహా అద్భుతం



**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోనీ తగ్గువారిపల్లి గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు లోకనాథ నాయుడు బ్రదర్స్ కు చెందిన ఫ్లాట్లో గురువారం వేసిన బోరు నందు 100 అడుగుల లోతు ప్రాంతంలో మూడు ఇంచుల నీళ్లు రావడం పట్ల మండలంలోని ప్రతి ఒక్కరు మంచి వేసవికాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్న పార్టీకి చెందిన లోకనాథ నాయుడు, హేమచంద్ర నాయుడులకు ఇంతటి నీళ్లు రావడం మహా అదృష్టంగా భావిస్తున్నామని తగ్గువారిపల్లె గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రస్తుతం 500 అడుగులకు పైగా బోర్ వేస్తున్న నీరు మరింతగా పెరుగుతుండడం పట్ల అక్కడికి వెళ్లి చూసిన వారంతా ఆశ్చర్యానికి గురైనట్లు తెలుపుచున్నారు. వైస్ సర్పంచిగా ఉంటూ తగ్గు వారి పల్లి పంచాయతీకి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయుచున్న లోకనాథ నాయుడుకి భగవంతుని ఆశీస్సులు ఇలాగే ఉండాలని తగ్గువారిపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు తెలిపారు.

# మార్షల్ అకాడమీని ప్రారంభించిన -ఎమ్మెల్యే అమర్

**పలమనేరు మేజర్ న్యూస్:** శారీరక మానసిక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గురువారం ఆయన వీ.కే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందిన పలువురు చిన్నారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో క్రీడలతోపాటు మార్షల్ ఆర్ట్స్ పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా ఆడపిల్లలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్ట్స్ పై మక్కువ పెరిగేలా చూడాలని తద్వారా వారికి ఆరోగ్యంతో పాటు పలు అంశాలలో అవకాశాలు లభించేందుకు వీలుంతుందన్నారు. ఈ సందర్భంగా అకడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలమనేరు బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, ఖాజా, నాగరాజు, మదన్, కిరణ్, శ్రీధర్, రమేష్,సురేష్ సుధాకర్, మోహన్,రామూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రక్యాబినెట్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు

**ఐరాల మేజర్‌న్యూస్:** ఎంతో కాలంగా పెండింగ్లో ఉండి ఎటువంటి అభివృద్ధికి నోచుకోని స్థితిలో ఉన్న తిరుపతి-కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్‌కు నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం అందరికీ తెలిసిందే. ఈ అంశంపై చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ. చిత్తూరు జిల్లా అభివృద్ధిలో భాగంగా 104 కి.మీ ల డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది,తిరుపతి-కాట్పాడి వయా చిత్తూరు రైల్వే డబుల్ లైన్ ఏర్పాటుకు కేంద్రం 1332 కోట్లు మంజూరు చేసింది. అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని చిత్తూరు రైల్వే లైన్ ఇపుడు అభివృద్ధికి ఇది ఒక కీలక అడుగు కాబోతోంది. ఈ రైల్వే లైన్ ద్వారా చిత్తూరు పరిసర ప్రాంతాల్లో విరివిగా లభించే గ్రానైట్,బెల్లం,మామిడి ఎగుమతులకు అవకాశాలు విరివిగా ఉన్నాయి. దీనికి విశిష్ట కృషి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మరియు చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్మోహన్ తదితర నాయకులకు తదితర మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్న విషయం అందరికీ తెలిసిందే. రాబోయే కాలంలో మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.



# ఒలింపియాడ్ లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంటెడ్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీచైతన్న విద్యార్థులు ప్రతిభను చూపుతున్నారు. ఈ సంవత్సరం జరిగిన ఐఎన్ఎస్టిఓ లెవల్ - 1 లో గెలుపొందిన విద్యార్థులు లెవల్ రాయగా అందులో లేఖనా స్థాయి (ఎస్ 5. 6 వ తరగతి విదార్థిని మొదటి బహుమతిని సాధించి లినోవ ట్యాబ్ ను బహుమతిగా అందుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవి మాట్లాడుతూ.. మంచి ప్రతిభలో మొదటి బహుమతిని సాధించిన లేఖన స్తాయిని అభినందించారు. రెండవ బహుమతి మోక్షిత -3, దాలిత్య-4 వ తరగతి, నాల్గవ బహుమతిగా యోనారిక -5ద తరగతి చరిష్మ -7వ తరగతి,చరణ్ తేజారెడ్డి - 4వ తరగతి, మూడవ బహుమతి 5ద వ బహుమతిగా రిక్షిల్- 5వ తరగతి,చేతన-9వ తరగతి గెలిపొందారని తెలిపారు. సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు మింగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి నిర్వహించే ఈ అయ్యన్టిఎస్ఓ పరీక్షలు శ్రీకాళహస్తి శ్రీ చైతన్య 2వ



బ్రాంచ్ విద్యార్థులు 750 సెలక్షన్స్ వచ్చిన్నందుకు చాలా అనందంగా ఉందని తెలిపి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు త్రివేణి, కల్పన, డీన్ సుబ్రమ్మణం, అయ్యన్ఎస్టి ఓ ఇన్చార్జులు గాయత్రి, భువనేశ్వరి, హై స్కూల్ కో-ఆర్డియేటర్ బాలజీ,కో-ఆర్డినేటర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబర్ చేబ్రోలు కిరణ్‌ను పెంచి పోషించింది టీడీపీనే

**వి.కోట, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మహిళలపై నిత్యం చిల్లర వ్యాఖ్యలతో రెచ్చిపోయే యూట్యూబర్ చేబ్రోలు కిరణ్ ను పెంచి పోషిస్తున్నది టీడీపీ ప్రభుత్వమే అనడానికి మాజీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, భారతి రెడ్డి పై చేసిన ఉదంతం ఒక ఉదాహరణ.టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేబ్రోలు కిరణ్ మరింతగా రెచ్చిపోతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పై, భారతీ రెడ్డి పై అత్యంత జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో చెలరేగిపోయాడు.అతడి చేష్టలపై చర్యలు తీసుకోవాలని వి.కోట పోలీస్ స్టేషన్లో రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు ఫిర్యాదు చేశారు.టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కిరణ్ మరింతగా వైయస్సార్సీపి ముఖ్య నేతలపై అనుచిత వాక్యాలు చేస్తున్నారని అందువలన 10 వతేదీ వి.కోట పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ సోమశేఖర్ రెడ్డికి చోప్రోలు కిరణ్ ఫిర్యాదు చేయడం జరిగింది. చోప్రోలు కిరణ్ కు టిడిపి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండటంతోనే అతడు మరింతగా బరితెగింపులకు దిగాడు. అతడిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుని ఉంటే ఈ రోజు ఇంత అరాచక శక్తిగా మారి ఉండేవాడు కాదు. టీడీపీ ప్రభుత్వం కిరణ్ అనే వ్యక్తిని పెంచి పోషించింది అని చెప్పడానికి ఇదొక నిదర్శనం.. ఈ కార్యక్రమంలో 5వ వార్డు నెంబర్ కుమార్ రాజా, ప్రధాన కార్యదర్శి పూలనాగ, యం.పీటీసీ చలపతి పాల్గొన్నారు.





# సిపిఎంకి విరాళాలు ఇవ్వండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీ ప్రజలు ఇస్తున్న ఆర్థిక, నైతిక మద్దతుతో ప్రజా క్షేత్రంలో అలుపెరగని పోరాటాలు చేస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. మే 8 తిరుపతిలో ప్రారంభం కానున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం కోసం గురువారం పట్టణంలో ఆర్థిక విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. జోలి పట్టి ఆర్థిక, నైతిక సహకారాన్ని అందించాలని ప్రజలను అర్థించారు. సిపిఎం ఆర్థిక విరాళాల సేకరణ కార్యక్రమానికి ప్రజలు నుంచి అపూర్వ స్పందన, మద్దతు లభించిందనీ, ఇదే ఆదరాభిమానాలు భవిష్యత్తు పోరాటాలకూ ఉండాలని పుల్లయ్య కోరారు. ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాధం, రాధమ్మ, సుబ్రమణ్యం, ప్రసాద్, ప్రవళ్ళిక, రాజా తదితరులు పాల్గొన్నారు.



## పలువురు ఏఎన్ఎంలకు పదోన్నతులు





**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసినట్లు రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. సచివాలయాల్లో గ్రేడ్-3 ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న సుజాత, వెంకటేశ్వరి, గాయత్రి లకు గ్రేడ్ -2 మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు. రొంపిచెర్ల-1 సచివాలయంలో పనిచేస్తున్న సుజాత పదోన్నతిపై పెద్దగొట్టిగల్లు హెల్త్‌సబ్ సెంటర్‌కు బదిలీ కాగా, బొమ్మయ్యగారి పల్లి సచివాల యంలో ఏఎన్ఎంగా పని చేస్తున్న గాయత్రి రొంపిచెర్ల హెల్త్ సబ్ సెంటర్ కు బదిలీ అయినట్లు తెలిపారు. రొంపిచెర్ల-2 సచివాలయ ఏఎన్ఎం గా పనిచేస్తున్న వెంకటేశ్వరి కూడా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్

**పలమనేరు మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లి గ్రామ సర్పంచ్ గోవిందప్ప ఆధ్వర్యంలో గ్రామం లోని నెల్లిపట్ల రోడ్డు క్రాస్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్డు మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులకు ఇబ్బంది కలగ కుండా ఉండడానికి మంచినీరు, మజ్జిగను అందుబాటులో ఉంచిన ట్లు సర్పంచ్ గోవిందప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఎంపీడీవో, ఈవోఆర్డి రాజేంద్ర బాలాజీ, సెక్రెటరీ సుబ్ర మణ్యం, వీరభద్ర, గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొన్నారు.




## ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆర్.టి.సి. డిపో ప్రెసిడెంట్ దక్కలి పోలయ్య ఆధ్వ ర్యంలో గురువారం డిపో నందు గేట్ ధర్నా నిర్వహించడం జరి గింది. ప్రెసిడెంట్ పోలయ్య మాట్లా డుతూ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు మేము ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని సంవత్స రాలుగా ఉద్యోగస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 1.2019 సర్క్యులర్ ను అమలు పరిచి ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ప్రభుత ప్రభుత్వాలు మారిన మా సమస్యలకు పరిష్కారం మాత్రం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పి.యస్. మణి, శంకరయ్య, మాధవ్, శశిధర్, రఫి, సునీల్ సుమారు, హరీష్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




## ఆర్యన్ గౌతం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్‌శంకర్‌కు సింగపూర్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో చిక్కు కున్నాడు. మార్క్ శంకర్ చదువుకుంటున్న స్కూల్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమా దంలో చేతులు, కాళ్ళకు గాయాలయ్యాయి. అదేవిధంగా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిపోవ డంతో ఇబ్బందులకు లోనయ్యాడు. మార్క్ శంకర్‌ను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తు న్నారు. చిరంజీవి మార్క్ శంకర్ ఆరోగ్యంగా ఉండాలని గురువారం సూళ్లూరుపేటలోని ఆర్యన్ గౌతం ట్రస్ట్ నిర్వాహకులు వల్లూరు రాజ పేదలకు ఈరోజు నుండి 14వ తేదీ వరకు 5 రోజు మధ్యాహ్నం 100 మందికి ఉచిత భోజనం ట్రస్ట్ ద్వారా స్థానిక గవండ్ల వీధి ఏర్పాటు చేశారు. ఉచిత భోజనం స్వీకరించిన వారు ,జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగుపడాలని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేదలకు మెరుగైన సేవలు అందించాలని ప్రసాదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ గౌతం ట్రస్ట్ నిర్వాహకులు వల్లూరు రాజా, స్థానిక జనసేన నాయకులు మహా భాష, హరిబాబు, కోటి, ఆవల దాసు, మల్లికార్జున్, సధం పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిన తిరుపతి

### కమిషనర్ ఎన్.మౌర్య కు అభినందనలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పన్నుల వసూళ్లలో తిరుపతి నగరపాలక సంస్థ మూడవ స్థానంలో నిలవడంతో రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ అధికారులు కమిష నర్ ఎన్.మౌర్యను అభినందించి జ్ఞాపికను అందించారు. గురువారం పట్టణాభివృద్ధి, పుర పాలక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కమిషనర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొన్నారు. రాష్ట్రంలో పన్నుల వసూళ్లలో తిరుపతి మూడవ స్థానంలో నిలవడంతో ప్రత్యేక కార్యదర్శి సురేష్, సిడిఎంఏ సంపత్ కుమార్‌లు కమిషనర్ ఎన్.మౌర్యను అభినందించి సన్మానించారు.

## ధ్యాన శాస్త్రం మీద అవగాహన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు వైద్య విద్యార్థులకు ధ్యాన శాస్త్రం మీద అవగాహన కార్యక్రమాన్ని ఎస్వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ధ్యాన శాస్త్ర ఉపాధ్యాయులు, ఫౌండర్, బ్రీత్, ఎనర్జీ హెల్త్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మరియు అగ్రిత్య పిరమిడ్ ధ్యాన ఆశ్రమం,ఇంటర్నేషనల్ స్పిరిచువల్ సైన్స్ టీచర్ ఫౌండర్ మాస్టర్ ప్రదీప్ విజయ్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ధ్యానం అనేది కేవలం, మన వికృత మనస్సులను శాంతపరచడం. ఇది మన అంతర్గత ఇంద్రియాలను సక్రియం చేస్తుంది మరియు స్వంత గొప్ప వాస్తవికతను అన్వేషిస్తుంది. ధ్యానం జపం కాదు, ధ్యానం ప్రార్థన కాదు. సరళంగా చెప్పాలంటే, 'మీ శ్వాస శక్తితో ఉండండి. మన మనస్సు ఎక్కువ లేదా తక్కువ ఖాళీగా ఉన్న తర్వాత, మన చుట్టూ ఉన్న విశ్వ శక్తిని మరియు విశ్వ సమాచారాన్ని స్వీకరించే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాము. ధ్యానం అంటే హాయిగా



కూర్చుని, చేతులు కట్టుకుని, కళ్ళు మూసుకుని, సహజమైన శ్వాస ప్రక్రియను గమనిస్తూ.. మంత్రాలు జపించకుండా.. భగవంతుని, విగ్రహాన్ని లేదా గురువును స్మరించుకోవడం. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ విభాగాధిపతులు, యు జి వైద్య విద్యార్థులు, వైద్య కళాశాల సిబ్బంది, బ్రీత్, ఎనర్జీ హెల్త్ ఫౌండేషన్, మరియు పిరమిడ్ ఆశ్రమం దేవరాజు నాయుడు, సీనియర్ మాస్టర్ రాంజీ, మల్లీశ్వరి ఉపాధ్యాయురాలు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర్.ఓ.వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్‌పై చర్యలు తీసుకోవాలి

### వీసీకి వినతి పత్రం. విద్యార్థి సంఘాలు



**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** ఎస్వియూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగినటువంటి దూరవిద్య యూజీ అండ్ పీజీ పరీక్షలు పూర్తిగా మాస్ కాపీంగ్‌తో జరిగాయి. ఈ దుర్మార్గానికి పాల్పడినటువంటి పరీక్ష కేంద్రాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి . విద్యార్థి సంఘాల డిమాండ్. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించాల్సినటువంటి ఎగ్జామ్స్‌ని ఇవాళ జిల్లా దాటి కొన్ని ప్రాంతాల్లో నిర్వహించడం వలన విద్యార్థుల నుండి మాస్ కాపీ చేయించుటకు వేలకు వెల ఫీజులు వసూలు చేయడం జరిగింది. దీనివలన కష్టపడి చదివే విద్యార్థులు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంది. అలాగే పరీక్ష హాల్ టికెట్ ఒకరిపై ఉంటే పరీక్ష మరొకరి రాయడం వారి వద్ద నుండి పదివేల రూపాయలు వసూలు చేసుకోవడం అక్కడ పరీక్ష కేంద్రాల్లో ఉండేటు వంటి అధికారులకు ఇదొక వ్యాపారంలా మారింది. ఎక్కడైతే ఈ మాస్ కాపీంగ్ జరిగిందో ఆ కేంద్రాలపై వెంటనే వి.సి ఒక కమిటీని ఏర్పాటు చేసి వెంటనే అధికారులను సస్పెండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. మాస్ కాపీంగ్ జరిగిన పరీక్ష కేంద్రాలను ఏవైతే ఉన్నాయో వాటిలో జరిగినటువంటి పరీక్షలను రద్దు . ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నాయకులు అజిత్, బాలాజీ. జిల్లా కార్యదర్శి లోకేష్, రాష్ట్ర కార్యదర్శి ముని పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా ఆర్టీసీ ఉద్యోగులు సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు జేజీ శేఖర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు పట్ల ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా గురువారం శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద ఎన్ఎంయు నేతలు నిరసన తెలిపారు. సర్క్యులర్ 1/19ను యథావిధిగా అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మెరుగైన ఈహెచ్ఎస్ విధానాన్ని అమలు చేయడంతో పాటు మెడికల్ లీవ్ కమిటేషన్ ప్రాతిపదికన ప్రతి నెల జీతం ఇవ్వాలని సూచించారు. మహిళా కండక్టర్ లకు చైల్డ్ కేర్ లీవ్ ఇచ్చి న్యాయం చెయ్యాలనీ, అక్రమ సస్పెన్షన్లను ఆపాలని తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలనీ, శ్రీకాళహస్తి డిపో పరిధిలో కండక్టర్, డ్రైవర్ల కోసం విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రీజినల్ నాయకులు వైడీ కుమార్, జోనల్ నాయకులు ఎల్వీకే రావు, మురళి, శివ కుమార్, ఎమ్మెస్ మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా సభ్యత్వ కార్డులు పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పార్టీ పంపిన తెలుగుదేశంపార్టీ సభ్యత కార్డులను సూళ్లూరుపేట నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సూచనల మేరకు మండలంలోని తల్వాయి పాడు గ్రామం నందు నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు కిలారి గోపి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తల్వాయిపాడు గ్రామం నందు 1617 ఓటర్లకు గాను 983 మంది ఓటర్లు సభ్యత్వం చేసుకోవడం జరిగిందన్నారు.ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసం ఉంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని తెలి పారు. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. పార్టీ సభ్యత నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూ రెన్స్ సౌకర్యం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కార్లపొడి చంద్రయ్య, గంగాబత్తిన భాస్కర్, కర్పూరం వెంకటాచలపతి, కన్నడి శ్రీనివాసులు, గుజ్జు రాధయ్య, కిలారి పెంచలయ్య, బెల్లంకొండ సుబ్బయ్య, సగుటూరు శ్రీనివాసులు, ఉచ్చూరు వెంకటయ్య, ఉప్పుటూరు సుబ్బారావు, బత్తల చెంగయ్య, కోడూరు మల్లయ్య, కుమారి శ్రీహరి, పిల్లి వీరయ్య, గంగాబత్తిన బసవయ్య, గంగాబత్తిన మహేశ్వరయ్య, తెలుగుదేశం పార్టీ మహిళలు పాల్గొన్నారు.

